
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 29 ఏప్రిల్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## అనంతలో శ్రీ శ్రీ శ్రీ గణపతిసచ్చిదానంద స్వామీజీ

# పర్యటన




**జ్ఞాన సాగర దత్త ఆంజనేయ పున ప్రతిష్ట**
**కుంభాభిషేకంఅనంత కు చేరుకున్న**
**శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామి**


**అంకుశం ప్రతినిధి అనంతపురం ఏప్రిల్ 29**

అనంతపురం నగరంలోని దత్త క్షేత్రంలో రేపు జ్ఞాన సాగర దత్త%జూ% ఆంజనేయ పున ప్రతిష్ట మహా కుంభ అభిషేకం కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ చేతుల మీదుగా మహా కుంభాభిషేకం రేపు ఉదయం 11 గంటలకు దత్త మందిరం నందుజరుగుతుంది అనంతపురం దత్తపీఠం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ వారు బాలస్వామి పాల్గొంటున్నారు అనంతపురంలో గత 30 సంవత్సరాలుగా దత్త క్షేత్రంలో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి నూతనంగా సుందరంగా దత్త క్షేత్రాన్ని మళ్లీ నూతన అంగులతో నిర్మించారు వివిధ రూములను నూతనంగా నిర్మించారు స్వామీజీ - మిగతా2లో









## యుద్ధ పరిస్థితులు వచ్చినా

# సిద్ధంగా ఉండాలి



- పాక్‌కు అనుకూలంగా మాట్లాడితే అక్కడికే వెళ్లిపోండి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా..
- అతిమంచితనం వద్దు
- మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలి
- ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలి

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అమరవీరులకు జనసేన సంతాపం ప్రకటించింది. మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అమాయకులను అత్యంత దారుణంగా చంపారన్నారు. ఉగ్రదాడి ఘటన దేశం మొత్తాన్ని కుదిపేసిందని.. పహల్గామ్ ప్రకంపనలు దేశమంతా వ్యాపించాయని తెలిపారు. - మిగతా3లో

## వియత్నాం 50వ వార్షికోత్సవ

# వేడుకలకు రామకృష్ణ



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వియత్నాం కమ్యూనిస్టు పార్టీ 50వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వియత్నం వెళ్లారు. బుధవారం నిర్వహించనున్న వార్షికోత్సవ వేడులకు వియత్నాం కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం మేరకు ఆయన మంగళవారం వియత్నాం రాజధాని హెూచిమిన్ సిటీకి చేరుకున్నారు. ఈ వేడుకలకు ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షుడు పల్లబ్ సేన్ గుప్త కూడా హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం గర్వకారణం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు.

- మిగతా2లో

## లక్ష ఎకరాల్లో అరకు కాఫీ

# పెంపకానికి చర్యలు

**గిరిజన ప్రాంతాల్లో రూ. 1000 కోట్లతో రహదారులు**
**ఆరు చోట్ల గిరిజన బజారులు ఏర్పాటు**
**గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 29):**

రాష్ట్రంలో ఈకూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఇప్పటి వరకూ గిరిజన ప్రాంతాల్లో 1300 కోట్ల రూ.లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కషి జరుగుతోందని తెలిపారు.ఇప్పటికే పార్లమెంట్ భవనంలోను,రాష్ట్ర అసెంబ్లీ భవనంలోను అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తత ప్రచారం కావించడం జరిగిందని అన్నారు.గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు రూ. 1000 కోట్లతో మారుమూల ప్రాంతాలన్నిటికీ మెరుగైన రహదార్లను అందుబాటులోకి తేనున్నట్టు పేర్కొన్నారు. అదే విధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, రూ. 156 కోట్ల లతో పలు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ - మిగతా2లో

# మీరే పార్టీ.. పార్టీయే మీరు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవు తోందని, ఎక్కడికక్కడ అంతులేని అవినీతి జరుగుతోందని, వాటన్నింటినీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, చంద్రబాబు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదని, విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ విధ్వంసమే కొనసాగుతోందని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో వైయస్ జగన్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా జగన్ ఏమన్నారంటే.. ప్రజలకు అండగా పలు కార్యక్రమాలు చేయాలి. ఆ కార్యక్రమాలు రాష్ట్ర స్థాయి దష్టిని కూడా ఆకర్షిస్తాయి. ఇంకా వాటి ద్వారానే మీ పనితీరు కూడా బయట పడుతుంది. ఈ ప్రక్రియలో పార్టీ జిల్లా అధ్యక్షులది చాలా కీలక బాధ్యత. సమాజంలో - మిగతా3లో

# హామీల అమలులో 'కూటమి' ఘోర వైఫల్యం




**తాడేపల్లి:** రాష్ట్రంలో 'వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్'గా వైఎస్సార్‌సీపీ పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించారని మాజీ మంత్రి, పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున వెల్లడించారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు

**ఆ బాధ్యత పార్టీపై ఉంది:**

రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్దేశించారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాసమస్యలపై ఉద్యమించేందుకు సిద్దంగా ఉండేలా పార్టీని సమాయత్తం చేయాలని ఆయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, ప్రజల గోడు పట్టించుకోని నిర్లక్ష్యం తాండవిస్తోందని, దీనిపై ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని జగన్ గుర్తు చేశారు.

**వాటిపై దృష్టి సారించాల్సి ఉంది:**

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారికి వైఎస్సార్‌సీపీ అండగా ఉండాలనే కోణంలో సమావేశంలో జగన్ పలు అంశాలు నిర్దేశించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ, కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటు, పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు పూర్తి సమన్వయంతో పని చేయాలని కోరారు.

**హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలి:**

రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. బాధితులకు అన్యాయం జరుగుతున్న ప్రతిచోటా వైయస్ఆర్‌సీపీ ఉండాలని వైయస్ జగన్ సూచించారు. ప్రజలకు కూటమి పార్టీలు 143 వాగ్దానాలను ఇచ్చాయి. సూపర్ సిక్స్ కాస్తా గాలికి వదిలేశారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు, ప్రజల జీవన ప్రమాణాల్లో తీసుకువచ్చిన మార్పులను మరోసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు వాగ్దానాల అమలు అనేది ఎక్కడా లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోంది. సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావడం లేదు. విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పేదలు తమ పిల్లలను చదివించుకోలేక, బడికి పంపాల్సిన పిల్లలను కూలికి పంపుతున్నారు. ఇటువంటి స్థితిలో వైయస్సార్‌సీపీ వారికి అండగా నిలబడుతుంది.

**రైతుల్లో భరోసా కల్పించాలి:**

రైతులను పట్టించుకునే తీరికే కూటమి ప్రభుత్వానికి లేదు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయంలో రైతేరాజుగా ప్రాధాన్యత ఇచ్చాం. రైతుభరోసా ద్వారా రైతులకు అండగా నిలిచాం. విత్తనం నంచి విక్రయం వరకు ఆర్బీకేల ద్వారా ఆనాడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆదుకుంది. నేడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇటీవలే గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్ళిన వైఎస్ జగన్‌కి మిర్చిరైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. దీనిపై వెంటనే సీఎం చంద్రబాబు స్పందించి కేంద్రానికి ఒక లేఖ రాసి, కేంద్రం ద్వారా మిర్చి కొనుగోళ్లు చేయిస్తామంటూ ఒక ప్రకటన చేసి, చేతులు దులుపుకున్నారు. ఆ తరువాత మిర్చి రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు మిర్చి రైతులు కనీస ధరలు లేక, అప్పులపాలై దారుణ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మిర్చి రైతులకు అండగా వైయస్ఆర్‌సీపీ కూటమి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడంతో పాటు, రాబోయే రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తే ఏ రకంగా మిర్చి రైతులను ఆదుకుంటామో కూడా వారికి ఒక భరోసాను కల్పించాలని వైఎస్ జగన్ నిర్దేశించారు.

**పొగాకు రైతుల గోడు కూటమి సర్కార్‌కు పట్టడం లేదు:**

పొగాకు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పొగాకు రైతులు తమ పంటను వ్యాపారులు కనీస మద్దతు ధరకు కూడా కొనుగోలు చేయడం లేదని చెబితే, సదరు వ్యాపారుల ఫ్యాక్టరీలకు కరెంట్ తీసేస్తాను అంటూ చంద్రబాబు డ్రామాలు ఆడారు. పొగాకు రైతులను అప్పటికప్పుడు నమ్మించి పంపి, ఆ తరువాత వారి గోడును కనీసం పట్టించుకోని ఘనుడు చంద్రబాబు. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పొగాకు రైతుల విజ్ఞప్తులకు స్పందించి వ్యాపారులు తప్పకుండా కొనుగోలు చేయాలని, లేని పక్షంలో మేమే కొనుగోలు చేస్తామని చెప్పి, మార్క్‌ఫెడ్ ద్వారా రూ.200 కోట్లకు పైగా వెచ్చించి మద్దతు ధరకు కొనుగోలు చేయించారు. అదీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చిత్తశుద్ధి. ఈరోజు మార్కెట్‌లో క్వింటా పొగాకు రూ.36 వేలు ధర పలకాల్సి ఉండగా, మార్కెట్‌లో రూ.22 వేలకు కూడా కొనడం లేదు. అందుకే పొగాకు రైతుల పక్షాన ఉద్యమించడానికి వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉండాలని సమావేశంలో వైఎస్ జగన్ నిర్దేశించారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున వివరించారు.

# రాజధానిలో మరిన్ని భూములు సమీకరణ

-మొదటిపేజీ తరువాయి

అవసరాలకు అదనంగా భూ సేుకరణ సహా పలు అంశాలను చర్చించారు. స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని సీఎం తెలిపారు. అదనపు భూుసేుుకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాుయనే అపోహలకు గురికావద్దన్నారు. తనకు, రైతుుులకు మధ్య దూరం ఉండదని చెప్పారు. 'కృష్ణా నదిపై మరో మూడు నాలుగు వారధులు కూడా ముస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెరుగుతుంది. రాజధాని విస్తురించి పెద్దఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు" అని సీఎం పేర్కొన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల స్మారక చిహ్నం ఏుర్పాటు చేయాలని రైతులు కోరగా... శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు. రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని అభ్యర్థించగా, దీన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు అని.. రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య అడుగు అవుతుందని సీఎం చెప్పారు. రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామని, రైతుల మంచి మనసును ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. భూములిచ్చిన రైతులుకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను చంద్రబాబు ఆహ్వానించారు. సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బయటపడిన బాబు భూ దాహం**

రాజధాని అవసరాలకు మరో 44,676 ఎకరాలు సమీకరించనున్నట్లు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం లీక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు చంద్రబాబు భూ దాహం రాజధాని రైతులతో నిర్వహించిన సమావేశంలోనే బయటపడింది. ప్రభుత్వ భూమియితో కలిపి ఇప్పటికే రాజధాని అవసరాలకు సీఆర్‌డీఏ చేతిలో 53,749 ఎకరాలున్న విషయం తెలిసిందే. ఇందులో రైతుల నుంచి సమీకరించిన భూమి 34,566 ఎకరాలు ఉంది. ఇంత భూమి ఉన్నప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయం, స్టేడియాల పేరుతో మరో 44 వేల ఎకరాలకు పైగా భూములను రైతుల నుంచి తీసుకోవాలని ముందుగా నిర్ణయించుకున్న తరువాతనే చంద్రబాబు ప్రభుత్వం మీడియాకు లీకు ఇచ్చింది. ఈ విషుయం సోమవారం రైతులతో సీఎం నిర్వహించిన సమావేశంలోనే బట్టబయలైంది. తుళ్లూరు, అముురావతి, తాడికొండ, మంగళగిరి మండలాల పరిధి లో మరిన్ని గ్రామాలలో భూములు సమీకరించాలని చంద్రబాబు సర్కారు నిర్ణయం తీసేసుకుని.. ఇప్పుడు భూముల విలువ పెరగాలంటే అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాుణం పేరు చెబుతోంది. అవి చేపట్టడానికి అవసరమైన భూములను రైతుల నుంచి తీసుకుంటామని రైతుల సమావేశంలో సీఎం చెప్పడం గమనార్హం.

# ఇప్పుడు సజ్జలే టార్గెట్టా...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా అరెస్ట్ లు జరుగుతున్నాయి. ఐపీఎస్ లతో పాటు రాజకీయ నేతలు కూడా ఇప్పటికే జైలుకు వెళుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో తమను ఇబ్బందులు పెట్టిన వారిపై పాత కేసులు తోడి మరీ లోపలికి పంపుతున్నారు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్ తో పాటు తాజాగా ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు ఇలా ఒక్కొక్కరు కీలక నేతలు జైలుకు వెళ్లి వస్తున్నారు. వీరిలో కొందరు జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు రాగా, మరికొందరు జైళ్లలోనే మగ్గుతున్నారు. అయినా సరే.. గతంలో కీలకంగా మారిన వారందరిపైనా వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పుడు అందరి వేళ్లూ సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపుతున్నాయి.. సజ్జల రామకృష్ణారెడ్డి గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆయనకు అప్పటి విపక్షాలు సకల శాఖ మంత్రిగా కూడా పేరు పెట్టారు. ప్రధానంగా హోం శాఖను ఆయన చెప్పుచేతల్లో ఉంచుకుని మరీ నాడు టీడీపీ నేతలను, కార్యకర్తలపై కేసులు పెట్టడమే కాకుండా, సాక్షాత్తూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యాభై మూడు రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉండటానికి కూడా సజ్జల డైరెక్షన్ అని టీడీపీ నేతలు బలంగా నమ్ముతున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ స్కిల్ డెవలెప్ మెంట్ స్కామ్ ను బయటకు తీసుకు వచ్చి నాడు సీఐడీ, ఇతర పోలీసు అధికారులతో మాట్లాడి చంద్రబాబు అరెస్ట్ వెనక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని టీడీపీ అగ్రనేతలే భావిస్తున్నారు కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లే నిరసనను వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు ప్రభుత్వ పెద్దలకు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో ఏమీ చేయలేకపోతున్నామన్న బాధ కనిపిస్తుంది. అయితే చట్టప్రకారంగా, అన్ని ఆధారాలను సేకరించిన తర్వాతనే ముందుకు వెళితేనే న్యాయస్థానాల్లో కూడా సజ్జలకు వెసులుబాటు లభించదన్న అంచనాలతో అధికారులు చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కూటమి పార్టీలకు కొరకరాని కొయ్యగా మారిన తరుణంలో ఆయన అరెస్ట్ ఎప్పుడు అన్నది ప్రతి రోజూ సోషల్ మీడియాలో టాపిక్ గానే మారింది. కొసరు నేతలకు కోరి పదవులు ఇస్తారా ఏంది? బలమైన చట్టం ఉన్న... అదే సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై నమోదవుతాయన్న కేసుల విషయంలో ముందస్తు బెయిల్ ను న్యాయస్థానం నుంచి తెచ్చుకుని కొంత ఊరట చెందుతున్నారు. అయితే తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి చుట్టూ ఉచ్చు బిగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అటవీ భూముల ఆక్రమణలో సజ్జల కుటుంబం ప్రమేయం ఉందని అధికారులు దాదాపు నిర్ధారణకు వచ్చారు. అటవీ శాఖ చట్టాలు చాలా బలంగా ఉంటాయి. అందుకే సజ్జల రామకృష్ణారెడ్డిని ఈ కేసులో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. చింతకొమ్మదిన్నె మండలం మద్దిమడుగు రిజర్వు ఫారెస్ట్ లో అడవిని నరికి అడ్డంగా సజ్జల ఫ్యామిలీ దున్నేసిందన్న ఆరోపణలున్నాయి. అరవై ఎకరాల ఫారెస్ట్ భూమి ఆక్రమించారంటూ అటవీ, రెవెన్యూ శాఖల నివేదిక కూడా ఇవ్వడంతో ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎప్పుడైనా అరెస్ట్ చేసే అవకాశముందన్న వార్తలు వస్తున్నాయి. యాభై ఎకరాలు ఆక్రమణకు గురైందని అటవీశాఖ చెప్పడంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు లోతుగా సర్వే చేసి పూర్తి స్థాయిలో కేసులు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

## అనంత లోశ్రీ శ్రీ శ్రీ గణపతిసచ్చిదానంద స్వామీజీ పర్యటన

-మొదటిపేజీ తరువాయి

కోసం ప్రత్యేకంగా నూతనంగా ఒక బ్లాక్ని నిర్మించారు ఇందుకు సంబంధించి ఏర్పాట్లను చిన్న స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ వారు మంగళవారం అనంతపురం నగరానికి చేరుకున్నారు అనంతపురం నగరంలోని దత్త మందిరంలో మంగళవారం సాయంత్రం విజయానంద తీర్థ స్వామీజీ శ్రీ చక్ర పూజ నిర్వహించి భక్తులకు ఆశీర్వాదం అందజేశారు అనంతపురం నగరంలోని పెద్ద ఎత్తున దత్త భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉదయం ప్రతిష్టకు సంబంధించిన విగ్రహాలకు భక్తులు పాలాభిషేకం చేశారు

## లక్ష ఎకరాల్లో అరకు కాఫీ పెంపకానికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

సౌకర్యాలను కల్పించే లక్ష్యంలో భాగంగా 6 ఐటిడిఏల పరిధిలో రూ. కోటి చొప్పున ఖర్చు చేసిన సంచార గిరి బజారులను ఏర్పాటు చేస్తాం. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు 9,246 మరుగుదొడ్లు మరియు 11,403 తాగునీటి సౌకర్యాల నిర్మాణాల కోసం రూ. 52.68 కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు. 422 అంగన్వాడి కార్యకర్తలు మరియు 1130 అంగన్వాడి ఆయాల పోస్టులు భర్తి చేయడం జరిగిందని చెప్పారు.అంతేగాక గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణీ వసతి గృహాలను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు.

## వియత్నాం 50వ వార్షికోత్సవ వేడుకలకు రామకృష్ణ

-మొదటిపేజీ తరువాయి

వియత్నాం పునరేకీకరణకు దారితీసిన కారణాలు..

వియత్నాం పునరేకీకరణకు దారితీసిన ప్రధాన పరిణామాల్లో వియత్నాం%-అమెరికా యుద్ధం (1955%-%1975) అత్యంత ప్రాధాన్యత కల్గింది. ఈ యుద్ధంలో అమెరికా ప్రభుత్వం దక్షిణ వియత్నాం ప్రభుత్వానికి మద్దతుగా యుద్ధం చేసింది. అయితే ఉత్తర వియత్నాం కమ్యూనిస్టు సిద్దాంతాన్ని ఆధారం చేసుకొని దేశాన్ని ఏకం చేయాలన్న సంకల్పంతో పోరాటం చేసింది. ఈ యుద్ధంలో లక్షలాది మంది ప్రజలు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు. కొన్ని ఏళ్ల అనంతరం రక్తపాత యుద్ధం 1975లో సైగాన్ పతనంతో ముగిసింది. ఈ యుద్ధం నుంచి వియత్నాం తిరిగి కోలుకుని, సమాఖ్య రాజ్యంగా అభివృద్ధి పథకంలో ముందుకెళ్లోంది.

## మీరే పార్టీ.. పార్టీయే మీరు:

-మొదటిపేజీ తరువాయి

గొంతులేని వారికి బాసటగా నిల్చేది ఎప్పుడైనా మనమే. ప్రతి సమస్యలోనూ మనం బాధితులకు తోడుగా ఉంటాం. తొలి నుంచి అలా నిలుస్తోంది, ఆ పని చేస్తోంది ఒక్క వైయస్ఆర్‌సీపీనే. రాష్ట్రంలో ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. ఆయన చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లోనూ విధ్వంసమే కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో మీ జిల్లాలో పార్టీ ఓనర్‌షిప్ మీదే. అందుకే ప్రజా సంబంధిత అంశాల్లో చొరవ చూపాలి. అంతేకానీ, ఒకరి ఆదేశాల కోసం ఎదురు చూడొద్దు. మీకు మీరుగా స్వచ్ఛందంగా కదలాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిని స్వయంగా కలవాలి. అలా వారితో కలిసి మొదట కదలాల్సిందే మీరే అన్న విషయం గుర్తుంచుకొండి.

మీమీ జిల్లాల్లో పార్టీ మీద మీకు పట్టు ఉండాలి. పార్టీ బలోపేతం కోసం గట్టిగా కృషి చేయాలి. బాధ్యతల నుంచే అధికారం వస్తుంది. పార్టీకి జిల్లాల్లో మీరే సర్వం. జిల్లాల్లో అన్ని స్థానాల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మీది. మనసా వాచా కర్మేణా అదే తలంపుతో పార్టీని నడపాలి. జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో పార్టీని గెలిపించడంలో మీదే కీలక పాత్ర. దీని కోసం ఏం చేయాలన్న దానిపై వ్యూహంతో కదలండి. గట్టిగా పని చేయండి. బాధితులకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి. మనమంతా రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాల కోసం పెట్టామనే విషయం మరిచిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం వెనకడుగు వేయకూడదు. ప్రతిపక్షంగా మనకు వచ్చిన అవకాశాలను వదిలి పెట్టకూడదు. జిల్లాస్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను మీరు బాగా వెలుగులోకి తీసుకు వస్తేనే ప్రజలకు దగ్గరవుతాం.

**ఏడాదిలోపే కూటమి ప్రభుత్వంపై..:**

మామూలుగా రెండు, మూడేళ్ళైతే కానీ ప్రభుత్వ వ్యతిరేకత బయటకు కనిపించదు. కాని ఏడాదిలోపే ప్రభుత్వం మీద వ్యతిరేకత తీవ్రంగా ఉంది. అందుకే యుద్ధ ప్రాతిపదికన కమిటీ నిర్మాణం పూర్తి చేయాలి. దీని తర్వాత పార్టీ పరంగా మీకూ, నాకూ పూర్తిగా పని ఉంటుంది. అందరం కలిసికట్టుగా పార్టీపరంగా కార్యక్రమాలు బలంగా ముందుకు తీసుకెళ్లాలి. అందుకే పార్టీ పరంగా నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లాల అధ్యక్షులతో పాటు, పార్టీ స్టేట్ కో%-%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ ఎంపీలు వైవీ సుబ్బారెడ్డి, పీవీ మిధున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, జి.శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ కమిటీ

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. ప్రజా ఫిర్యాదులపై ఈ శాసనసభ కమిటీ మొదటి సమావేశం విశాఖలో ఏర్పాటు చేశామని రఘురామరాజు అన్నారు. ఆ కమిటీ విధి విధానాలపై ప్రజలు, ఎమ్మెల్యేలకు కూడా అవగాహన లేదని చెప్పారు. ఈ కమిటీని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మీడియా ముందుకు వచ్చామని అన్నారు. ఏ ఫిర్యాదు నైనా శాసనసభ్యుల ద్వారా రిఫర్ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపైన తమ కమిటీలో చర్చించి, సంబంధిత అధికారులకు లేఖలు పంపిస్తామని తెలిపారు. చర్యలకు రిఫర్ చేస్తామని... కానీ నేరుగా చర్యలు తీసుకునే అధికారం కమిటీకి లేదని స్పష్టం చేశారు. ఇప్పటికీ కొన్ని పిటిషన్లు తమ దృష్టికి వచ్చాయని... అయితే సుమోటోగా కేసులు తీసుకునే అధికారం తమకు లేదని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ కమిటీ ఉందన్నారు. ఈ కమిటీని పటిష్టంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని రఘురామరాజు వెల్లడించారు.


## యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

షికారుకు వచ్చినట్లు వచ్చి పర్యాటకులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువా, ముస్లింవా అని అడిగి మరీ అత్యంత క్రూరంగా అమాయకుల ప్రాణాలు తీశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దు భద్రత అత్యంత అవసరమన్నారు. నిరాయుధులతో యుద్ధం చేయకూడదని తెలిపారు. ఎంతో నమ్మకంతోనే కశ్మీర్ పర్యటనకు వెళ్లారన్నారు. కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన ఉన్నంత వరకు ప్రశాంతంగా ఉందని.. అధికారం రాష్ట్రం చేతిలోకి వెళ్లగానే ఇలాంటి ఘటన జరిగిందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. దేశమంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైందని వెల్లడించారు. లక్షలాదిమంది కశ్మీరీ పండిట్లు వలస వెళ్లిపోయారని తెలిపారు. అప్పటి నుంచి కశ్మీర్ మండుతూనే ఉందన్నారు. కశ్మీర్ భారత్‌లో భాగమే.. ఎప్పటికీ అంతే అని స్పష్టం చేశారు. భారత్‌లో ఉండి పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్‌పై ప్రేమ ఉన్నవారు ఆ దేశం వెళ్లిపోవచ్చని అన్నారు. మతం అడిగి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతుంటే నమ్మరెందుకని ప్రశ్నించారు. అతిమంచితనం కూడా మంచిది కాదని అభిప్రాయపడ్డారు. కాల్చుకుంటూ పోతే చూస్తూ ఊరుకోవాలా.. అతి సహనం కూడా ప్రమాదకరమన్నారు. పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించామని గుర్తుచేశారు. జనసేన ఉన్నది తెలుగు రాష్ట్రాల్లోనే.. కానీ మాది జాతీయ విధానమని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులను ఎదుర్కోవాలంటే ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. హిందువులకు ఉన్నది ఒక్కటే దేశమని.. ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలని అన్నారు. హత్య చేసి మోదీకి చెప్పుకోండి అన్నారని.. పర్యాటకులు చెబుతున్నారని తెలిపారు. ఉగ్రదాడిలో చనిపోయిన మధుసూదన్ కుటుంబానికి పరిహారం ప్రకటించారు పవన్. జనసేన పక్షాన మదుసూదన్ కుటుంబానికి యాభై లక్షలను ప్రకటించారు. అతని కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 'మనం ఏదొక రూపంలో ప్రాణాలు కోల్పోతాం.


## నియోజకవర్గవ్యాప్తంగా కార్యకర్తలు
# కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 29:** అనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన గొలుగూరి సత్యం భార్య శ్రీమతి పాపాయి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, ఇదే గ్రామంఇందిర నగర్ కాలనీ కి చెందిన కేదారి రంగారావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వారిని వారి కుటుంబ సభ్యులను,రంగంపేట మండలం పాత వీరంపాలెం గ్రామానికి చెందిన బత్తిన వెంకట్రావు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను, బిక్కవోలు మండలం రంగాపురం గ్రామానికి చెందిన నక్క వీర వెంకటరమణ చిన కుమారుడు అప్పలస్వామి అస్వస్థత గురయ్యారు. వారిని, పెదపూడి మండలం పెద్దాడ గ్రామానికి చెందిన యార్లగడ్డ రాంబాబు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులు కాశి, సాయిలనుపరామర్శించిన అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వీరితో పాటు గండి వెంకటేశ్వరరావు, తోటకూర స్వామి, కొత్తపల్లి చంద్ర రావు(మాజీ సర్పంచ్), ఎలుగుబంటి కృష్ణ, ముత్తాబత్తుల నాగేశ్వరరావు వార్డు సభ్యులు, కుతుకులూరు ఉప సర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి , నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి (మురళి)(వైయస్ఆర్‌సీపీ అనపర్తి గ్రామ కమిటీ కన్వీనర్), వల్లభ శెట్టి రామ సతీష్ (తూర్పుగోదావరి జిల్లావైయస్ఆర్‌సీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు), పాల శ్రీను, కేదారి బాబురావు, తేతల దోసారెడ్డి, గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు చిట్టిబాబు, గ నికొండ పొట్టయ్య, గనికొండ జాను, గనికొండ గొల్లయ్య, గనికొండ శ్రీను, నల్లి అబ్రహం, మారిశెట్టి సత్యనారాయణ, కొనాల సత్యనారాయణ రెడ్డి, పొట్నూరి రాము, వడిసెల వెంకన్న,



వడిసెల రాఘవ,గండికోట వీరభద్రరావు (రంగాపురం గ్రామ సర్పంచ్), కొమారపు శ్యాంబాబు (ఉప సర్పంచ్), గండికోట అప్పారావు, పోటు రాంబాబు, నక్క అర్జున ,నక్క సాయి బాబా సాగర్, తుమ్మల దుర్గయ్య, పోటువెంకటేశులు , గండికోట కృపాదనం , గండికోట గోవిందు ,దొనకొండ సత్యనారాయణ ,తంగేళ్ల దుర్గయ్య ,మడికినాగేష్, గార్లపాటి కృష్ణ ,గండికోట దానయ్య ,కేత కొండయ్య, పెద్దాడగ్రామసర్పంచ్ డోకుబుర్ర కృష్ణ, వాసంశెట్టి అప్పారావు తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డీటీ అండగా మేమున్నాం.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





- ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆర్డీటీ కార్యాలయంలో చర్చ
- ముఖ్యమంత్రిని కలిసి పరిస్థితిని వివరిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 29:** ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను కలిశారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్ ను కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలంటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థకు జిల్లాకు ఒక వరం లాంటిందని ఈ విషయంలో సంస్థకు మేము అండగా ఉంటామని మాంచూతో దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలంతా చర్చించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుని కలుస్తున్నట్టు వివరించారు. మే 2న ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో ఆయన దృష్టికి ఆర్డీటీ అంశాన్ని తీసుకెళ్తామని దగ్గుపాటి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయి ఆ సంస్థ నిధులు యధావిధిగా వచ్చే వరకు తాము విశ్రమించమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎం. భాష టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాకు ఆర్డిటి సంస్థ ఒక వరం

- ఐదు దశాబ్దాలుగా నిరుపేదలకు సేవలు అందిస్తున్న గొప్ప సంస్థ ఆర్డిటి
- జిల్లా గ్రంధాలయానికి ఎనలేని కృషి చేసిన ఆర్డిటి
- మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దీన్

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 29:** అనంతపూర్ జిల్లాలో ఆర్ డి టి సంస్థ ఎంతోమందికి సేవలందిస్తోందని మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దీన్ తెలిపారు. ఆర్ డి టి సంస్థకు నిధుల నిలిపివేత పై నేడు గౌస్ మొద్దీన్ తన కార్యాలయం నందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 56 సంవత్సరాలుగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో విద్యకు, ఆరోగ్యానికి, పేదరిక నిర్మూలనకు ఆర్ డి టి సంస్థ కృషి చేసిందన్నారు. ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిన ఘనత ఆర్డిటి సంస్థకి దక్కుతుందన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ లో ఆర్ డి టి ఆసుపత్రి ద్వారా ఉచితంగా చికిత్స అందించడం ద్వారా ఎంతోమంది లబ్ధి పొందాలని తెలిపారు. కరోనా సమయంలో వేల మందికి ఉచితంగా చికిత్స అందించి ఎన్నో వందల ప్రాణాలు కాపాడిన ఘనత ఆర్డిటి సంస్థదే అని పేర్కొన్నారు. తాను గ్రంథాలయ చైర్మన్ ఉన్న సమయంలో అనంతపురంలో డిజిటల్ గ్రంథాలయం కోసం ఆర్డిటి సంస్థ కోటి 50 లక్షల రూపాయలు అందించిందన్నారు. ఆర్డిటి సహకారంతో డిజిటల్ గ్రంథాలయాన్ని పూర్తి చేశామని తెలిపారు. అలాగే ఒడిసిలో ఆర్డిటి సహకారంతో 20 లక్షల రూపాయలతో గ్రంథాలయాన్ని నిర్మించామన్నారు. ఆర్ డి టి సహకారంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎన్నో పాఠశాలలు కళాశాలలో నిర్మించారన్నారు. కొన్ని లక్షల మందికి ఆర్డిటి తన సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. ఆర్ డి టి సంస్థ పై కేంద్ర ప్రభుత్వం విధించిన జీవోను రద్దు చేయాలని ఈ



సందర్భంగా ఆయన ఎన్డీఏ ప్రభుత్వాన్ని కోరారు. తమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని గౌస్ మొద్దీన్ పేర్కొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్.సిఆర్ఏ
# రెన్యూవల్ గురించి చర్చించిన నాయకులు

- ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరిన నాయకులు
- ఆర్డీటీ కోసం నా వంతు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 29:** సేవ్ ఆర్డీటీ కమిటీ సభ్యులు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. మంగళవారం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఉన్న ఎమ్మెల్యేని కలిసి ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కాకపోవడం కారణంగా జరుగుతున్న నష్టాన్ని వారు వివరించారు. సేవ్ ఆర్డీటీ కన్వీనర్ షకీల్ షఫీతో పాటు వైసీపీ, సీపీఎం ఇతర పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కలిసి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల గురించి చర్చించారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో సేవ్ ఆర్డీటీ పేరుతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ వేశామని షకీల్ షఫీ, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ వివరించారు. ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగిపోతే ఈ ప్రభావం కొన్ని వేల మందిపై ఉంటుందని అందుకే ఎన్డీఏ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో ఎమ్మెల్యేలంతా ఈ విషయం మీద మాట్లాడుతున్నామని రేపు






ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి పరిస్థితిని తెలియజేస్తామన్నారు. మే2న ప్రధాని మోదీ అమరావతికి వస్తున్నారని ఈ సమయంలో ముఖ్యమంత్రి ద్వారా ఆర్డీటీ గురించి చెబుతామన్నారు. ఒకవేళ ప్రధాని పర్యటనలో అది కుదరకపోతే ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ద్వారా కేంద్రం దృష్టికి అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఆర్డీటీ కోసం నా వంతు ప్రయత్నం కచ్చితంగా ఉంటుందని ఇందుకోసం ఢిల్లీ వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కొగటం విజయ్ భాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కాంగ్రెస్ నేత దాదా గాంధీ, కార్పొరేటర్ గౌస్ బెగ్, డిస్కవరీ అనిల్ కుమార్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార సరిపూటి రమణ, తెలుగుయువత ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం భాష, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, టీడీపీ నాయకులు ఇసాక్, సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకూటమి అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 29:** రాజ్యసభ ఉప ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ శ్రీ పాక వెంకట సత్యనారాయణ రాజ్యసభ అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ కేంద్ర మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాసవర్మ, వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, కూటమిఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు

## కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 29:** చిత్తూరు జిల్లా గంగవరం (మం), కీలపట్లలోని శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మే 5 నుండి 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 8 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు,



పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. గజేంద్ర, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు శ్రీ కోనేటిరాయ స్వామివారి బ్రహ్మోత్సవాలకు మే 4న సాయంత్రం 5.30 నుండి రాత్రి 8.30 గంటలవరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రాంభమవుతాయి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. వాహనసేవల వివరాలు ఇలా ఉన్నాయి 05-05-2025 ఉదయం - ధ్వజారోహణం (కర్కాటక లగ్నం- మధ్యాహ్నం 12.05 నుండి 12.20 గంటల వరకు) సాయంత్రం - పెద్ద శేష వాహనం 06-05-2025 ఉదయం - చిన్న శేషవాహనం సాయంత్రం - హంస వాహనం 07-05-2025 ఉదయం - సింహ వాహనం సాయంత్రం - ముత్యపుపందిరి వాహనం08-05-2025 ఉదయం - కల్పవృక్ష వాహనం సాయంత్రం - సర్వభూపాల వాహనం 09-05-2025 ఉదయం - మోహినీ ఉత్సవం సాయంత్రం - శ్రీవారి కల్యాణోత్సవం, గరుడ వాహనం 10-05-2025 ఉదయం - హనుమంత వాహనం సాయంత్రం - వసంతోత్సవం, గజ వాహనం 11-05-2025 ఉదయం - సూర్యప్రభ వాహనం సాయంత్రం - చంద్రప్రభ వాహనం 12-05-2025 ఉదయం - రథోత్సవం సాయంత్రం - అశ్వవాహనం 13-05-2025 ఉదయం - చక్రస్నానం సాయంత్రం - ధ్వజావరోహణం ఉత్సవాల్లో భాగంగా మే 9వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ .500/- చెల్లించి ఇద్దరు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్తరీయం, రవికె, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. మే 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఈనెల 30వ తేదీన ధర్మవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం..

మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్రీ మతి కాచర్ల లక్ష్మి

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్, 23:** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఈనెల 30వ తేదీ ఉదయం 11:30 గంటలకు అత్యవసర కౌన్సిల్ సమావేశమును నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొత్తం 11 అంశాలపై అజెండా తయారు చేయడం జరిగిందని, ఈ అజెండాను కౌన్సిల్ సమావేశంలో చదివి, ఆమోదించడం జరుగుతుందని తెలిపారు. అభ్యంతరాలు




ఏమైనా ఉంటే కౌన్సిల్లోనే చర్చించడం జరుగుతుందని ఛైర్ పర్సన్ శ్రీ మతి కాచర్ల లక్ష్మి తెలిపారు. అదేవిధంగా పట్టణములో నీటి సమస్య, వీధిలైట్లు, తదితర సమస్యలను కూడా చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున సకాలంలో కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు అందరూ కూడా హాజరు కావాలని తెలిపారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్,29 :** ఎలక్ట్రానిక ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు. మంగళవారం ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచిన గోడౌన్ ను తనిఖీ



చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఆర్డిఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.